క్లుప్తంగా

చీరాల విచ్చేసిన మంత్రి చెల్లుబోయిన



డాక్టర్ శశిధర్‌తో ముచ్చటిస్తున్న మంత్రి వేణుగోపాల కృష్ణమూర్తి

చీరాల రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణమూర్తి గురువారం చీరాల విచ్చేశారు. కొత్తపేటలోని సనాతన్ జీవన్ ట్రస్టు చైర్మన్, ప్రముఖ నాడీ వైద్య నిపుణులు డాక్టర్ జి. శశిధర్ వీఆర్ఎస్అండవైఆర్ఎస్ కళాశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గృహాన్ని మంత్రి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణమూర్తి తోపాటు స్థానిక శాసన సభ్యుడు కరణం బలరామ కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, వలివేటి మురళీకృష్ణ డాక్టర్ శశిధర్‌లు ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

భావన్నారాయణుడికి కుంభ హారతి బహూకరణ



కుంభహారతి పాత్ర అందజేస్తున్న దాతలు

చినగంజాం: మండలంలోని సోపిరాల గ్రామానికి చెందిన పల్లపోలు శ్రీను జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు స్థానిక భావన్నారాయణ స్వామి ఆలయంలో రూ.30 వేల విలువ కలిగిన కుంభ హారతి పాత్రను బహూకరించారు. గురువారం భావన్నారాయణ స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులు భార్య శివకళ్యాణి, కుమార్తెలు గౌతమి, భావనలు ఆలయ అర్చకులు అళహరి మోహన లక్ష్మీనరసింహాచార్యులకు అందజేశారు.

అన్నదానం అభినందనీయం



దివ్యాంగులకు భోజనాన్ని అందిస్తున్న కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: ప్రభుత్వ వైద్యశాలలోని దివ్యాంగులకు భోజన ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పరిమళ ఫౌండేషన్ బీవీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులకు భోజనం ఏర్పాటు చేశారు. కృష్ణచైతన్య ముఖ్యఅతిథిగా హాజరై దివ్యాంగులకు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ పద్మేష్, అనంత లక్ష్మీ, కౌన్సిలర్‌లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

బల్లికురవ ఎంపీడీవోగా బ్రహ్మయ్య



సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో

బల్లికురవ: బల్లికురవ ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీహెచ్ కృష్ణ ఇటీవల ఉద్యోగోన్నతిపై డ్వామా ఏపీడీగా విజయనగరం జిల్లాకు వెళ్లారు. ప్రకాశం జిల్లా కొండపి ఎంపీడీవోగా పనిచేస్తున్న బ్రహ్మయ్య ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. మండల అభివృద్ధికి కృషిచేస్తానని చెప్పారు. ప్రభుత్వం పథకాలను సకాలంలో అర్హులకు సకాలంలో అందించాలని కార్యాలయ సిబ్బంది, సెక్రటరీలు, సచివాలయ సిబ్బందిని కోరారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను ఈవోఆర్డీ సుమతి, కార్యాలయ ఏవో రాంబాబు, సెక్రటరీలు, శుభాకాంక్షలు తెలిపారు.

దళితుల భూమి ఆక్రమణపై విచారణ



నిందితులను విచారిస్తున్న ఎస్టీ, ఎస్టీ డీఎస్పీ రమణ

అద్దంకి రూరల్: అద్దంకి పోలీసు స్టేషన్‌లో నమోదైన దళితుల భూఆక్రమణ కేసులో బాపట్ల ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ ఏవీ రమణ గురువారం విచారణ చేపట్టారు. ఆక్రమణకు గురైన దళితుల భూమిని సందర్శించి నిందితుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. అద్దంకి పోలీస్ స్టేషన్‌లో దళిత నాయకుల ఎదుట సాక్షులను విచారించారు. నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పెదగంజాంలో ప్రభుత్వ పథకాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు



కొడవలివారిపాలెంలో పాల్గొన్న అధికారులు, పాలకులు

● ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

చీరాల: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు అన్నారు. గురువారం పట్టణంలోని క్లస్టర్-1 జక్కావారివీధి సచివాలయ పరిధిలో పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచనలతో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే ' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను డిస్‌ప్లే బోర్డులు ఆవిష్కరించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల సారథిగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల మేలు చేసే పలు సంక్షేమ పథకాలను అందించిందన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు-1 కోండ్రు బాబ్జి, వార్డు కౌన్సిలర్ గోలి జగదీష్, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జులు కోలా శివ, దాసరి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, గోలి రవి, అక్కల శంకర్, అవ్వారు బాలాజీ, భువనగిరి అనూరాధ, యాసం రామారావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని 9వ వార్డులో వార్డు కౌన్సిలర్ మల్లెల లలిత అధ్యక్షతన మున్సిపల్ క్లస్టర్-2 ఆంధ్రరత్న నగర్ సచివాలయంపరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, షేక్ సుభాని, మహిమూద్, గోలి గిరి, టీ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

☛ రూరల్ మండలం విజయనగర్ కాలనీ సచివాలయ పరిధిలో పార్టీ ఆదేశాల మేరకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, పీపీసీఎస్ చైర్మన్ బోయిన కేశవులు, జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు నల్లబోతుల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

బల్లికురవ: పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని పార్టీ మండల అధ్యక్షుడు, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. కొణిదెన సచివాలయం వద్ద పార్టీ జండా డిస్‌ప్లే బోర్డులు ఆవిష్కరణతోనూ 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యాయుడు ఐవీ సుబ్బారెడ్డి సర్పంచ్ లేపాక్షి, జేసీఎస్ అధ్యక్షుడు టీ. నరేష్, ఈవోఆర్డీ సుమతి స్థానిక నేతలు పాల్గొన్నారు.

చినగంజాం/కారంచేడు: ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో మండలంలోని పెదగంజాం సచివాలయం-1 పరిధిలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ముసుంపు నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సచివాలయ పరిధిలో ఇప్పటివరకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో పొందిన లబ్ధికి సంబంధించిన వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాటుకూరి బాబురావు, గ్రామ కార్యదర్శి ఎం భారతి, ఎంపీటీసీ సభ్యులు ఆమంచి వెంకట సుబ్బారావు, ఎస్ సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ కేవీ రెడ్డి, కేవీ సుబ్బారావు చౌదరి, ఎస్సీసెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్, బీసీ సెల్ కన్వీనర్ వీవీఆర్ ప్రసాద్, స్థానిక నాయకులు, వలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

☛ ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా కారంచేడు మండలం కొడవలివారిపాలెంలో సర్పంచ్ కొడాలి మోహనకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, నాయకులు గోగినేని సతీష్‌బాబు, గ్రామ కార్యదర్శి జయప్రకాష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వంకాయలపాడు గ్రామంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, పంచాయతీ సర్పంచ్ గద్దల రత్నకుమారి, మహేష్ బాబు, ఎంపీటీసీ శిరోమణి, ఐటీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ కడప సుధాకరరెడ్డి, పర్చూరు ఏఎంసీ డైరక్టర్ కాసు సుబ్బాయమ్మ, పిచ్చిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎర్రం సుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ పిడవర్తి రామస్వామి రెడ్డి, మాజీ సర్పంచ్ భవనం రామిరెడ్డి, వార్డు సభ్యులు భవనం గాంధీ రెడ్డి, వంకాయలపాటి సత్యానందం, మాజీ ఏఎంసీ డైరక్టర్ తనుబొద్ది అంకిరెడ్డి, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, కార్యదర్శి సురేష్, నాయకులు, గ్రామ వలంటీర్‌లు పాల్గొన్నారు.

☛ పర్చూరు మండలంలోని వీరన్నపాలెం గ్రామ సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కఠారి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయంలో ప్రభుత్వ పథకాల లబ్ధి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



కొణిదెనలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న పేరయ్య



జక్కావారివీధిలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ జగదీష్



వంకాయలపాడులో పథకాల గురించి వివరిస్తున్న నాయకులు



మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

జగనన్న పాలనలో ప్రతి ఇంటా ఆనందాలు

● ఏపీ శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: సీఎం జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ ఆనందాలు కనబడుతున్నాయని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం రాత్రి మండలంలోని మోదేపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని పేరాయపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణచైతన్య గ్రామంలోని ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఘనత ఒక్క జగన్‌కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరు లబ్ధి పొందారన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలు తీరాయన్నారు. ఇంటింటా బుక్‌లెట్ అందజేసి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలకు అభ్యున్నతి పాటు పడుతున్న జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అవిశెన జ్యోతి, పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల జగన్ మోహన్ రెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

జీడిపప్పు కార్మికులు ఐక్యంగా ఉండాలి

వేటపాలెం: స్థానిక సర్వోదయ కాలనీ వద్దగల జీడీపప్పు ఫ్యాక్టరీల వద్ద జాతీయ జీడిపప్పు దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. జీడీపప్పు వ్యాపారి ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ దేశంలో అధిక ఎగుమతి వస్తువుల్లో జీడిపప్పు ఉందన్నారు. ఎగుమతులు వల్ల విదేశీ మారక ద్రవ్యం ఆర్జించే పరిశ్రమగా పేరొందన్నారు. దేశీయంగా ఈ పరిశ్రమ ద్వారా ఎక్కువ మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో వేటపాలెంలో 145 ఏళ్ల క్రితం జీడిపప్పు పరిశ్రమలు స్థాపించబడ్డాయని తెలిపారు. జీడిపప్పు పరిశ్రమలో యాంత్రీకరణ ఏర్పడటంతో కార్మికుల సంఖ్య తగ్గిందన్నారు. అయితేప్పటికీ ఈ పరిశ్రమలో కార్మికులు కొంత మేరకు అవసరం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం జీడిపప్పు ప్రరిశ్రమలకు ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. అనంతరం జీడిపప్పు పరిశ్రమలో 60 ఏళ్లుగా ఉపాధి పొందిన మహిళా కార్మికులకు సంస్థ యజమానులు సత్కరించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, సుధాకర్, రావి మస్తాన్‌రెడ్డి, పూల శ్రీనివాసరావు, శేఖర్, పెంచలయ్య, శ్రీను, లలిత, వెంకటరత్నం, పుష్ప, అంకయ్య, కోటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



జీడిపప్పు కార్మికులను సన్మానిస్తున్న సంస్థ ప్రతినిధులు

వర్షం తెచ్చిన ఆనందాలు



వైదనలో వర్షాలకు కళకళలాడుతున్న మొక్కజొన్న



లక్కవరంలో కళకళలాడుతున్న వరి

బల్లికురవ: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా రెండు రోజులుగా బల్లికురవ మండలంలో వర్షాలు కురుస్తున్నాయి. ముక్తేశ్వరం గుంటుపల్లి, అంబడిపూడి, వల్లాపల్లి, కొమ్మినేని వారిపాలెం, వైదన, కూకట్లపల్లి గ్రామాల్లో ఖరీఫ్‌లో బోర్లకింద సాగుచేసిన ఆహార ధాన్యమైన వరికి ఆశించిన చీడపీడలు ఈ వర్షాలకు దుబ్బుపై నుంచి తడవటంతో కొంత మేర తగ్గాయని రైతులు చెప్పారు. కంది, మిర్చి, జూట్, మొక్కజొన్న, కూరగాయల పైర్లు ఈవర్షాలకు జీవం పోసుకుని కళకళలాడుతున్నాయి. బుధ, గురువారాల్లో మండలంలో 15.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. ఈ వర్షాలకు రబీ పైర్లుగా పప్పు శనగ, మినుము, పొద్దు తిరుగుడు, జొన్న సాగు చేయవచ్చని వ్యవసాయాధికారిణి ఎస్‌వీపీ కుమారి తెలిపారు.

మార్టూరు: అల్ప పీడన ప్రభావంతో మండలంలో బుధవారం నుంచి తేలికపాటి వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలు కురవక పోయినప్పటికీ ఆగకుండా కురుస్తున్న తేలిక పాటి జల్లులతో ప్రస్తుతం సాగులో ఉన్న మిర్చి, పొగాకు, వరి, కూరగాయలు తదితర పంటలకు వర్షం ప్రయోజనకరంగా ఉంటుందని ఉద్యాన వన శాఖాధికారి బీ హనుమంత నాయక్ తెలిపారు.

ఆడుదాం ఆంధ్రాతో క్రీడాకారులకు ఉపయోగం



మేదరమెట్లలో మాట్లాడుతున్న ఎంపీడీవో సురేష్‌బాబు



కారంచేడులో మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ

మేదరమెట్ల: ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందని.. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఎంపీడీవో సురేష్‌బాబు అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో విలేజ్ లెవల్ కమిటీ సభ్యులకు హెచ్‌ఎంలు, పీడీలకు, బీవోలకు ఆడుదాం ఆంధ్రాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆటల పోటీలు డిసెంబర్ 15 నుంచి సచివాలయ స్థాయిలో ప్రారంభమయ్యి 5 రోజుల పాటు జరిగి తదుపరి మండల స్థాయిలో 11 రోజులు, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుశీల, మండస్థాయి నాయకులు పాల్గొన్నారు.

కారంచేడు: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ పీ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ఆయన మండల పరిషత్ సమావేశ హాలులో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో విధి, విధానాలను తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు, ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

పాస్టర్లకు గౌరవం కల్పించిన ఘనత జగనన్నదే

చీరాల టౌన్: రాష్ట్రంలో ఉన్న పాస్టర్లందరికీ సముచిత స్థానం కల్పించి గౌరవ వేతనం అందిస్తున్న వైఎస్సార్ సీపీకి అందరం అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మేడిద జాన్సన్ సూచించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో చీరాల నియోజకవర్గ పాస్టర్ల ఆత్మీయ సమావేశాన్ని పార్టీ బాపట్ల రీజనల్ చైర్మన్ పట్టెం డేవిడ్ మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పాస్టర్లకు కనీస గుర్తింపు ఇవ్వలేదని, దేవుని పరిచర్య చేసుకునే పాస్టర్లను గుర్తించి సీఎం జగన్ సముచిత స్థానం కల్పించారన్నారు. దేశంలో ఏ సీఎం కూడా చేయని విధంగా పాస్టర్లకు గౌరవ వేతనం అందించి అండగా నిలిచిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చూసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కామాక్షి హాస్పిటల్ ఎండీ తాడివలస దేవరాజ్, రూపసుమ, రాజేష్, నాగమోహన్, ఆదాం, పాల్ రమేష్, నియోజకవర్గ పరిధిలోని చీరాల, వేటపాలెం మండలాలు, మున్సిపాలిటీలో ఉన్న పాస్టర్లు పాల్గొన్నారు.



జాన్సన్‌ను సత్కరిస్తున్న పార్టీ నాయకులు

26న ఎన్ఎంఎంఎస్ మోడల్ టెస్ట్

మార్టూరు: మండల కేంద్రం మార్టూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 26వ తేదీ ఆదివారం ఉదయం మార్టూరు, యద్దనపూడి మండలాలకు చెందిన విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు సంబంధించి మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్టూరు స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మోడల్ పరీక్షను సంబంధిత విద్యార్థులు వినియోగించుకోవాలని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వలేటి నాగేశ్వరరావు, శేషగిరి తెలిపారు. వివరాలకు 98485 19294లో సంప్రదించాలని కోరారు.

ఘనంగా ప్రబోధిని ఏకాదశి



ఆలయంలో నిర్వహిస్తున్న లక్ష తులసీ దళార్చన



తులసీమాలాంకృతుడైన చెన్నకేశవస్వామి

చినగంజాం: మండల కేంద్రం చినగంజాంలో వేంచేసియున్న భూ సమేత భావన్నారాయణస్వామి దేవాలయంలో కార్తీక మాసంలో వచ్చే ప్రబోధిని ఏకాదశి (చిలుకు ఏకాదశి)ని గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భావన్నారాయణునికి లక్ష తులసీ దళాలతో అర్చన నిర్వహించారు. భక్తులు వారి గోత్రనామాలతో అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు అళహరి మోహన లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా మహిళా భక్తులు విశేషంగా పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి సహస్ర దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వలివేటి శివనారాయణ, వెంకట రామానుజం, జీ పిచ్చయ్య, మహిళా భక్తులు పాల్గొన్నారు.

యద్దనపూడి: మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో వేంచేసి ఉన్న చెన్నకేశవస్వామి ఆలయంలో కార్తీక ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నారాయణం శ్రీనివాసాచార్యులు స్వామివారికి లక్షతులసి దళాలతో విశేషపూజలు, అభిషేకాలు, నిర్వహించారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ



దుస్తులు అందిస్తున్న సేవాదల్ సభ్యులు



చినగంజాంలో చీరలు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

వేటపాలెం: స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోగల సత్యసాయి మందిరంలో సత్యసాయి బాబా జన్మదినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం 50 మంది అనాథలకు దుప్పట్లు, లుంగీలు, చీరలు పంపిణీ చేశారు. 170 మందికి మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. జిల్లా సేవాదళ్ కో ఆర్డినేటర్ ముంగర రాంబాబు సంస్థ ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా యూత్ కో ఆర్డినేటర్ హర్షిత, మండల కన్వీనర్ నరసింహారావు, వంక సుధాకర్, శివప్రసాద్, పి గణేష్ సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

చినగంజాం: స్థానిక సత్యసాయి సేవా సమితిలో భగవాన్ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. 200 మందికి అన్నసంతర్పణ, సత్యసాయి జన్మదిన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ మాజేటి శ్రీనివాసరావు, జిల్లా కో ఆర్డినేటర్ లక్ష్మీ ప్రసన్న, సమితి కో ఆర్డినేటర్ లక్ష్మి, పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పోటీలు

చినగంజాం: రాజ్యాంగ దినోత్సవం (నవంబరు 26) పురస్కరించుకొని మండల స్థాయి క్విజ్ పోటీలను గురువారం చినగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో చినగంజాం, పెదగంజాం, కడవకుదురు, పల్లెపాలెం, కేజీబీవీ హైస్కూల్, సంతరావూరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించి ఫలితాలను ప్రకటించారు. కడవకుదురు హెచ్‌ఎం కుర్రా రామారావు, చినగంజాం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పీ ఆంజనేయులు విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చినగంజాం హెచ్‌ఎం డీ రత్నకుమారి, కడవకుదురు హెచ్‌ఎం కుర్రా రామారావు, డీ నారాయణ రెడ్డి, సీహెచ్ కుమార్, పీ ఆంజనేయులు, కే నాగరాజు, వై శ్రీనివాసరావు, ఎస్‌కే షాహీదా బేగం. జ్యోతి, వరలక్ష్మి, ఎస్ త్రిపురాంతకరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు బహుమతులు

అద్దంకి రూరల్: అద్దంకి డిపో నుంచి ఇంకొల్లు రూటు తిరిగే బస్సుల్లో నవంబర్ నెలనుంచి ప్రయాణికులకు గిఫ్ట్ స్కీమ్ ఏర్పాటు చేయనున్నట్లు డీఎం రామ్మోహనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా బస్సుల్లో తిరిగే ప్రయాణికులు తీసుకున్న టికెట్‌పై వెనుక భాగంలో పేరు, ఫోన్ నంబర్ రాసి ప్రయాణం ముగిసిన తరువాత బస్సులో ఏర్పాటు చేసి బాక్స్‌లో వేయాలని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన, 17వ తేదీన డ్రా తీసి బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు.